# బ్రతుకు తెరువు ★

రచన :
"ప్రవీణ సుశ్రీ"

ఆఫీసులో గోడగడియారం ఐదు కొట్టడంతో ఎక్కడి సీట్లు అక్కడ ఖాళీఅయ్యాయి. నేనూ ఫైళ్ళను సరిచేసి బయటపడ్డాను. పగలంతా ఫైళ్ళలో తలదూర్చి పనిచేయడంవలన తల భారంగావుంది, కణతలు నొక్కుకుంటూ అయ్యరు హోటలుకు దారితీశాను. కాఫీతాగిం తర్వార నా తల నా స్వాధీనంలోకి వచ్చింది, ఇపుడు నా మెడమీదనున్న తల నిజంగా నాదేననిపించింది. అంత తేలిగ్గావుంది నాకపుడు, బిల్లుచెల్లించి బయటపడ్డానో లేదో పాపం!...హోటలుముందు జనం. గారడీ విద్యేమోననుకున్నాను, నాకు గారడీ విద్యలు చూడ్డం అంటే చిన్నపట్నించీ చాలా సరదా!...కానీ! అది నేను ఆశించినట్లుగా గారడీ విద్యేమీ కాదు. అది ఓహృది విదారక దృశ్యం, ఒక పిల్లవాడు పట్టుమని పదేండ్లు వుంటాయో లేదో మరి!...పాపం! మూర్ఛరోగంలావుంది. మెళ్ళో ఏదో ఇత్తడి బిళ్ళ!... చేతిలో!...ఓ! తాళాలగుత్తి!...నీళ్ళలో తడిసిపడి వున్నాడు. ఎవరో పుణ్యాత్ముడు నీళ్ళుపోస్తుంటే! గజ! గజా! వణుకుతూ! రెండు చేతులదోసిళ్ళతో! గట! గటా! తాగేస్తున్నాడు, అంటే! అప్పటికి చాలా తతంగమైందన్నమాట, అతను పడిపోవడం! గిల! గిలా! తన్నుకోవడం! వాళ్ళు! బిందెలు! బిందెలు! నీళ్ళు గుమ్మరించడం...చేతికి తాళంచేతు లివ్వడం! అతడులేవడం! ఇంత కథా జరిగిందన్నమాట.

అతడింకా నీళ్ళు పోస్తూనేవున్నాడు, ఆ అబ్బాయి ఇంకా తాగేస్తూనేవున్నాడు, చూస్తుండగనే బిందుడు నీళ్ళు అమాంతంగా త్రాగేశాడు. అందరూ తలో రకంగా అనుకుంటున్నారు, "ఇదంతా నాటకమండీ! మూర్ఛాలేదు! గీర్ఛాలేదు!" అని అంటున్నాడో పెద్దమనిషి, అందరూ దానికి తందానతానని వంత పలికారు. నాకైతే ఆయనమీద చాలా కోపంవచ్చింది. నయాపైసా దానం చేయకపోగా ఇచ్చేవాళ్ళనుగూడా ఇవ్వనీయకుండా చేసేటట్టుగావున్నయ్ ఆయనమాటలు.

"ఏమండీ! మీరన్నదే నిజమైతే! ఆ అబ్బాయి అన్ని బిందెల నీళ్ళు ఎలా త్రాగేడంటారు?" అని నేనన్నాను వుండబట్టలేక, "మీరు చాలా అమాయకులండీ! అవన్నీ అతను తాగారే అనుకుంటున్నారా? ...లేదండీ! లేదు సగం నీళ్ళు అన్ని తాగినట్టే తాగి క్రిందకు వదిలేస్తాడు ఏదో కొన్ని తాగుతాడు. ఇవన్నీ డబ్బు సంపాదనకు వేసే వేషాలు! అంతా పచ్చిమోసం" అనుకుంటూ 'గుసగుస' లాడుతూ వెళ్ళిపోయాడా అగంతకుడు. ఆ అబ్బాయి డబ్బులు అడుక్కుంటున్నాడు. కొందరు జాలిగలవారు తమకు తోచింది ఇస్తున్నారు, మరి కొందరు కరకు కసాయిగుండె గలవారు ఏమీ ఇవ్వక పోగా ఇచ్చేవాళ్ళనూ తీక్షణంగా చూస్తూ, వాళ్ళు మోసపోతున్నారని జాలిదలస్తూ లేనిపోని మాటలంటూ వెళ్ళిపోతున్నారు, నాకేమీ పోలుపోవడం లేదు" ఇది 'ఎలా మోసం! అవుతూంది' అని నాలో నేను తర్జనభర్జన చేస్తుండగా!

'బాబూ! ధర్మం!' వాడు నాదగ్గరగావచ్చి చేయిచాపాడు వాడ్ని నేను నఖశిఖ పర్యంతం పరీక్షించాను, ముఖం పీక్కుపోయి, కళ్ళులోనికిపోయి నిరాశగా చూస్తున్నాయి...బట్టలు పూర్తిగా తడిసిపోయాయి, గజగజ వణికిపోతున్నాడు, తడిబట్టలనిండా మట్టికొట్టుకునివుంది, తలనుండి నీళ్ళు బొట్లుబొట్లుగా కారుతున్నాయి.

'బాబూ! ధర్మం!' మళ్ళీ వాడు అనేంతవరకూ నేనీ ప్రపంచంలోకి రాలేకపోయాను, వాడి దైన ముఖం చూస్తుంటే నాకెక్కడా అనుమానం అనేది కలుగడం లేదు, వాడి మొఖంలో అమాయకత్వమే తొణికిసలాడ్తోంది! గాని వీళ్ళన్నట్లు పచ్చిమోసం మాత్రం నాకగుపించడం లేదు నాకు జాలివేసింది, వెంటనే జేబులోకి చేయిపోనిచ్చాను, అర్ధరూపాయి తగిలింది... అది మా ఆవిడకు మల్లెపూలు పట్టుకపోవడానికి రోజూ జేబులోవుండే ఖర్చు తాలూకు పైసలు. అంతే! వెనుకాముందూ ఆలోచించకుండ వాడి వణుకుతున్న తడి చేతుల్లోవుంచి నేను ఇంటిముఖంపట్టాను.

అప్పటినుండి ఆమూర్ఛ అబ్బాయి రోజూ ఎక్కడో ఒకచోట నాకు తడిబట్టలతో ప్రత్యక్షమవ్వడం నేను పావలా అర్ధ ఇవ్వడం జరుగుతూనేవుంది.

ఒకరోజు నేను ఆఫీసు పనిమీద ప్రక్క టౌనుకు

బనియన్ల తయారింపులో
మా ప్రత్యేక తయారింపులు
★ గాయత్రి ఫైన్_సరైన కొలత
★ విస్పా ఫైన్_సరైన కొలత
★ T.N.H స్పెషల్_సరైన కొలత
★ హాంక్ కాంగ్_(రీసైజు)
★ నైలాన్ బనియన్లు(రీసైజు)
TRADE MARK
తయారించువారు:
ది నంజప్పా హొయిసరీస్ తిరుపూరు_2

ఆంధ్రా మరియు ఒరిస్సా జిల్లాలకు ఏజెంట్లు:
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం.

కెళ్ళవల్సివచ్చింది, ఆ టౌనులో మాకు దగ్గరి బంధువులు వుండటంవలన నాకు భోజన వసతి విషయం అట్లే బాధలేకుండా కుదిరిపోయాయి. నేను ఎప్పుడు ఆవూరు వెళ్ళినా వాళ్ళ ఇంట్లోనే నాబస ఏర్పాటవుతూంది, నాపని ముగించుకుని నేను సాయంత్రం షికారుకని ఆవూరి వెలుపలవున్న తోటకి వెళ్ళాను, నేనెప్పుడు ఆవూరు వెళ్ళినా ఆతోటలోకి వెళ్ళి సాయంత్రం కాసేపు కూర్చునిరాందే వుండలేను ఏదో చిన్న మోస్తరు రచయితను కాబట్టి నాకు వూహాలోకాల్లో విహరించడం అంటే చాలా ఇష్టం. అందుకే నేనెప్పుడూ అలా సాయంత్రం ఏకాంత ప్రదేశాలకు వెళ్ళి కాసేపు కూర్చుండివస్తాను ఇది. నా హాబీ! ఇంతలో నావెనుక చెట్లలోనుండి నాకీ మాటలు విన్పించాయి.

"ఒరే! రామిగా! ఇక్కడ అలిగి కూకున్నావా? ...అయ్య నిన్ను పిలుత్తాండు, ఇయ్యాల నీవే ఎల్లాలాంట టౌనుకి"...

"ఇయ్యాల నే ఎల్లలేను నాకు పెయ్యి బాగోనేదు! జెరం వొత్తాందని సెప్పినగా అయ్యకి?...ఇయ్యాల నీ వెల్లగూడదేటి?" ఏమో! నాకు తెల్దు! ఇదిగో ఈ బిళ్ళ మెళ్ళో ఏసుకో!"

"నే ఏసుకోను!...నే యెల్లను!"...

"ఏసుకోవు?...నీ యెల్లవు?...అయ్యోయ్!"...

"ఉండరా!...ఇంటికి పద"...

సంభాషణ ఆగిపోయింది...వాళ్ళు నావెనగ్గా వెళ్ళిపోతున్నారు. వాళ్ళిద్దర్నీ నేను చూశాను. ఆశ్చర్యం! ...వాడే!...వాడే!...ఆరోజు మా వూర్లో మూర్ఛ వచ్చి పడిపోయిన అబ్బాయి వాళ్ళల్లో ఒకడు...సందేహంలేదు. ఇంకొకడు కొంచం పెద్దగావున్నాడు వీడి అన్నయ్యన్నమాట!...వాళ్ళను నేనూ అనుసరించాను వాళ్ళకు తెలీకుండా! వాళ్ళ సంభాషణ విన్నతర్వాత. ఇదేదో మిష్టరీలావుంది నాకు ఆ మిష్టరీని విడదీయాలనే వుద్దేశ్యంతో బయలుదేరాను. వాళ్ళు ఆ తోటలోనే ఒక గుడిసెవద్దకు దారితీశారు. నేను వాళ్ళకు అగుపించకుండా చెట్లచాటుగుండావుండి గమనించదలచాను.

బయట ఒక పక్కా మంచంలో ఒక బక్కా చిక్కిన శరీరం శవంలాంటి మనిషిపడివుంది...దగ్గుతూంది. ఆమె వాళ్ళ తల్లి అని పోల్చుకోడానికి నాకట్టేకాలం పట్టలేదు. ఇంకొక అస్థిపంజరం ముందు త్రాగిస్తోంది. ఇది పురుషాకారం వీళ్ళిద్దరూ వాళ్ళ తల్లిదండ్రులన్నమాట. ఆమె రోగిష్టి అన్నమాట. పరిస్థితులు అవగాహన చేసుకున్నా.

"ఏరా! రామిగా ఈయాల టౌనుకు ఎల్లవురా? నూత్తుండవుగా! మీ అమ్మేమో మంచాన పడ్డది. నేనేమో దాన్ని నూసుకుంటావున్నా...నీ వియాల ఎల్లకుంటే ఎలా జరుగుతా దనుకున్నవ్!...ఆ మూర్ఛ బిళ్ళ మెళ్ళో ఏసుకుని టౌనుకి ఎల్లరా"... అంటున్నాడు ముసలాడు దగ్గుతూ! 'అయ్యా! ఈయేల నా ఒంట్లో బాగోనేదు! ఈరిగాణ్ణి పంపేయి!" అని రామిగాడు దీనంగా అన్నాడు.

"ఆడు ఎత్తి ఇంట్లో కూడు ఎవరుచేత్తారనుకున్నవ్? ...జెరంనేదు గిరంనేదు ఒరేయ్! ఈరిగా వాడి మెళ్ళో ఆబిళ్ళ తగిలించు" అన్నాడు ముసలాడు.

ఈదిగాడు అమూర్ఛబిళ్ళ రామిగాడి మెళ్ళోవేశాడు.

"బాబా! నేయెళ్ళలేనే!" అన్నాడు దీనంగా రామిగాడు. అంతే! ఆ ముసలాడు రామిగాడి జబ్బ పట్టుకుని బరబరా కొంతదూరం ఈడ్చికెళ్ళాడు...వీపు మీద నాల్గు అంటించి ఒక్కతోపుతోశాడు. రామిగాడు అమాంతంగా ముందుకు పడిపోయాడు...తల్లి ఏమిటో నీరసంగా అంటోంది. బహుశాకొట్టు వద్దని ఆమె వుద్దేశం అయివుంటుంది.

రామిగాడు ఏడుస్తుంటూ! తూలుతుంటూ! నెమ్మదిగా అక్కణ్ణించి కదిలాడు... నేను వాడికి అగుపించకుండా వాడిని అనుసరించాను... "అంతా మోసం! పచ్చిమోసం! నిజంగా ఆరోజు ఆపెద్దమనిషి అన్నట్లు ఇదంతా మోసం! దగా!" నాకు వీళ్ళు రోజూ చేస్తున్న మోసం తెలిసిపోయింది. ఈగుట్టు నలుగురిలో బయటపెట్టేయాలి. వీడి ఆట కట్టించాలి!" అనుకుంటూ నేను వాడిని అనుసరించాను... వాడికి కొంతదూరంలో నేను నడుస్తున్నాను. టౌనులోకి ప్రవేశించాము.

ఒక హోటలు ఎదురుగా వాడువచ్చి నిలబడ్డాడు. నేను అంతా గమనిస్తూనేవున్నాను. అంతే వాడు అటూ ఇటూ చూచి వెంటనే క్రింద పడిపోయాడు నేను చూస్తుండగనే!... పడికొట్టుకుంటున్నాడు. ఇంతలో జనం పోగయ్యారు, మామూలుతతంగమంతా జరిగిపోతూంది. కొంతమంది నీళ్ళుతెచ్చి పోస్తున్నారు. ఒకతను తాళాలగుత్తి చేతులోపెట్టాడు. వీడింకా కొట్టుకుంటూనేవున్నాడు. కాళ్ళు చేతులు, మూతి వంకరులు పోతున్నాయి. నోటివెంట నురుగువస్తుంది. గుడ్లు తేలవేస్తున్నాడు. చూస్తున్నవారంతా 'అయ్యో పాపం!' అని జాలిపడుతున్నారు. నాకు ఒళ్ళు మండింది. నేను జనంలోకి దూరబడ్డాను.

అంతే వెళ్ళి వాడి రెక్క పట్టుకుని లేపి ఈ చెంపా ఆ చెంపా 'ఫెడీ ఫెడీ' యని వాయిద్దామనుకున్నాను, ఇదంతా పచ్చిమోసమని, నేను చూసిందంతా వీళ్ళందరికీ చెప్పి వాడి బ్రతుకు బట్టబయలు చేద్దామనుకున్నాను. అంతే ముందుకు ఒక్కడుగువేశాను, పళ్ళు పటపట మని కొరుకుతూ!

అంతలో వాడు లేచి కూర్చున్నాడు, వణుకుతూ నీళ్ళు త్రాగుతున్నాడు... కాసేపటికి లేచినుంచుని అందర్నీ యాచిస్తున్నాడు. అందరు జాలిదలచి డబ్బులిస్తున్నారు. ఇక లాభంలేదు వీడి గుట్టు బయటపెట్టాలి. అందర్నీ మోసంచేస్తున్నాడు. అందరూ మోసపోతున్నారు. ఇది అంతా...'పచ్చిమోసం' అని ఒక్కపెట్టున అరవాలనుకున్నాను... గాని ... ఒక్కసారిగా ...మంచానికి అతుక్కుపోయున్న వాడి రోగిష్టి తల్లి,

సాటిలేని
పంజుటెక్స్
P టెక్స్‌హీరో
హాంకాంగ్ ఫైన్
మరియు అనేక రకముల తయారింపులు
తయారించువారు:
ది పంజు టెక్స్‌టైల్స్
తిరుప్పూరు-638602.

ఆంధ్రా మరియు ఒరిస్సా జిల్లాలకు ఏజెంట్లు:
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం.

ఎముకలగూడులాంటి వాళ్ళ నాన్న, వాడి అన్న,... పేదరికం! ఇండాకటి వారి మాటలు,... వారి దీనస్థితి, ఏ పరిస్థితుల్లో వాడు వాళ్ళు కాల్తున్నా మంటల జ్వరాన్ని సైతంఖాతరు చేయకుండావచ్చిన వాడి పరిస్థితి. ఇప్పటి వాడి స్థితి, ఇవన్ని నాకపుడు ఓ ఫిలిం రీలులా కళ్ళల్లో తిరి?ంది.

అంతే నా హృదయం ద్రవించింది. నేను వీడి వయస్సులో అల్లరిచిల్లరిగా తిరిగాను. గాని వీడో తన తలిదండ్రులకోసం ఎలా పాటుపడుతున్నాడో ఆలోచిస్తే నా బుఱ్ఱ వేడెక్కిపోయింది. ఇక నేను ఆలోచనల్లో పడిపోయాను. అప్పటి వయస్సులో నా జీవితానికీ వీడి జీవితానికి గల తారతమ్యాన్ని త్రాచులో తూస్తున్నాను. అంతే..."బాబూ! ధర్మం!" వాడు నా దగ్గరగా వచ్చాడు. ఆ పిలుపుతో ఒక్కసారిగా నే నీలోకంలోకి వచ్చాను. నా అప్పటి కోపమంతా ఆవిరై అదే స్థానంలో జాలి ప్రేమ, దయతోనిండిపోయింది, ఏమీ మాట్లాడకుండా వాడి చేతిలో ఓ ఐదు రూపాయల నోటుంచి, వాడు విస్తుపోయి చూస్తుండగా నేను హోటల్లోకి దారితీశాను.

"ఉన్నవారికే అన్ని సుఖాలూ! రయ్యోరయ్యో!
లేనవారి గతి ఈలోకంలో నుయ్యోగొయ్యో!
...కోటి విద్యలూ కూటికోసమే రన్నారన్నా!
ఇల్లూ వాకిలి నీదీనాదీ సున్నాసున్నా!..."

ఏదో పాత పాట రేడియోల్లోంచి వినవస్తూంది.

# కారకులెవరు?

రచన: శ్రీ కె. అంజయ్య

అయ్యా...అయ్యా...అని ఒగరుస్తూ ఎదురు వచ్చిన కూతుర్ని చూడగానే గుండె జల్లు మంది రామయ్యకు. అయినా ఎక్కడలేని ధైర్యంతో గుండె దిటవు చేసుకుని కూతురు దగ్గరకు రాగానే ఏమిటన్నాడు?

అంతే...కన్నకూతురు ఏడుపు లంకించుకొంది, వెక్కిళ్ళ మధ్య మెల్లి మెల్లిగా బయట పెట్టింది. "అమ్మ సచ్చి పోనాది అయ్యా!"

ఆ మాటలు వినగానే గుడిసెకు పరుగెత్తాడు రామయ్య. అప్పటికే చుట్టుప్రక్కల వాళ్ళంతా పోగయ్యారు.

రామయ్య వచ్చాడో లేదో చుట్టూరా ప్రోగయిన జనం పక్కకు జరిగి త్రోవనిచ్చింది.

లోపలికెళ్ళి చచ్చిన పెళ్ళాన్ని చూడగానే ఏడుపాగిందికాదు రామయ్యకు. నిజంగా అది ఏడుపు కాదు. గుండెల్ని అరగదీసి కార్చిన కన్నీళ్ళు. ఎంత ప్రేమగా చూచుకునేవాడు తన పెళ్ళాన్ని. తనంటే ప్రాణమిచ్చేది మంగి. తన ప్రాణంలో ప్రాణం మంగి. "తన్నే కలవరిస్తూ పోనాదంట ఆఖరుకు. దేవుడికి కళ్ళు కుట్టాయో ఏమో తమ ముచ్చటైన జోడి చూడలేక తీసుకపోయాడు తన మంగిని.

ఇప్పటికి వారం రోజులైంది తన మంగికి జొరం రాబట్టి. ఊళ్ళో దవాఖాన ఉన్నమాటే కాని డాక్టరు దొర ఒకరోజైనా నిలకడగా ఉంటేనా? కంపౌండర్ వచ్చి చూడబట్టి వారం రోజులు గడిచాయి, ఎంతకూ తగ్గనే లేదు.

నిన్న పైలేమో దవాఖాన ఎట్టా ఉందో అని చూచిపోడాని కొచ్చాడో లేక హాజరు వేసుకోడానికి, జీతం తీసుకోడాన్కి వచ్చాడేమో డాక్టరు.

డాక్టరు దొర వచ్చాడని తెలియగానే పరుగున ఎళ్ళాడు రామయ్య, "బాబూ నా పెళ్ళాం చావు బతుకుల్లో ఉంది. ఒక్కసారొచ్చి చూచిపోండి" అని నెత్తి నోరు బాదుకుని మొత్తుకుంటే పది రూపాయల భీజు ముట్టజెప్పమన్నాడు.

ఎక్కడనుంచి తేగలడు తాను డబ్బు. పొద్దస్తమానం కష్టపడి కూలికెళ్తే ఒచ్చేదే రెండు రూపాయలు.

తనకు, తన పెళ్ళా పిల్లల తిండికే బొటాబొటి సరిపోతుంది. ఇక ఎక్కడనుంచి తెచ్చేది పది రూపాయలు. ఉన్నచోట పది రూపాయలేమో కాని పది తెల్ల కాగితాలుకూడ పుట్టించలేడు. ఈ వారం రోజుల బట్టే కొద్దో గొప్పో అప్పు చేసి తన మంగికి మందోమాకో పెట్టుకుంటున్నాడు. ఇప్పుడు తన కెవడిస్తాడు తన కప్పుగా పది రూపాయలు. లేనోన్ని లోకం మీద ఎవ్వడు నమ్ముతాడు! కనిపిస్తే ఎక్కడో అప్పడుగుతాడోనని అంతా పక్కకు తప్పుకుంటారు.

తన బాధ చూడలేకనో లేక ఎక్కడ దాపురించాడురా వీడనేమో రెండు గోళీలు రాసిచ్చి తెచ్చి వేయమన్నాడు, ఇంకా కావాలంటే సీసా తెచ్చుకుని దవాఖానాలోని నీళ్ళ మందు కొంచకుపొమ్మన్నాడు.

గోళీలకై పట్నం పోవాల. పట్నం పోవాలంటే డబ్బు కావాల. అందుకే రోజూ కూలీ కెళ్ళే దొర దగ్గరకు పోయి ఎంతగానో బతిమా

---

నేను బయటకు చూశాను కిటికీలోంచి, వాడింకా డబ్బులు అడుక్కుంటూ నేవున్నాడు, వాడు జీవితాంత అలానే అడుక్కుంటూ నేవుంటాడు పాపం...వాడి జీవితం ఇక మారదు! ఈ లోకం ఇక మారదు...ఛ్ఛ!